క్లుప్తంగా

స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా క్రమశిక్షణ

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతోపాటు మంచి క్రమశిక్షణకు స్కౌట్స్ అండ్ గైడ్స్ దోహదపడుతుందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు సంస్థ నోడల్ అధికారి మహ్మద్ హబీబ్ బాషాను కలిసి కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఈ కార్యక్రమం అమలుపై చర్చించినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాజాగా ఎన్‌టీఆర్ హెల్త్‌వర్సిటీ పరిధిలో కళాశాలో స్కౌట్స్ గైడ్స్ ఏర్పాటుకు అనుమతులు వచ్చాయని, ఈ కార్యక్రమాల్లో భాగంగా వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాల నిర్వహణకు అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యతో పాటు ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం జీవో విడుదలకు ముఖ్యమంత్రి చంద్రబాబును కోరతామన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో జైలు, జరిమానా

కాకినాడ లీగల్: మద్యం తాగి బైక్ నడిపిన కేసులో నలుగురికి రెండు రోజుల చొప్పున జైలు శిక్ష, 24 మందికి జరిమానా విధిస్తూ కాకినాడ ఒకటో స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ హెచ్.వీరభద్రుడు తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో, తాళ్లరేవు మండలం కోరంగి పోలీసు స్టేషన్ పరిధిలో మద్యం తాగి బైక్‌పై వెళ్లేవారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేశారు. సోమవారం కోర్టులో హాజరుపర్చగా నలుగురికి ఒక్కొక్కరికి రెండు రోజుల జైలు శిక్ష, 24 మందికి రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

పండ్లు, రగ్గుల పంపిణీ



వృద్ధురాలికి పండ్లు, రగ్గులు పంపిణీ చేస్తున్న అభిమానులు

కాకినాడ రూరల్: వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన అభిమానులు సోమవారం రమణయ్యపేటలోని పలు వృద్ధాశ్రమాలలో పండ్లు, రగ్గులు పంపిణీ చేశారు. ఆశ్రమ శ్రావణిలో వృద్ధులకు పండ్లు, రగ్గులు అందించి కన్నబాబుకు ఆశీస్సులు ఇవ్వాలని అభిమానులు ధోని శ్రీను, కర్రి చక్రధర్, మోకా కృష్ణంరాజు, నాయుడు, సిద్ధా శివాజీ తదితరులు కోరారు.

వ్యక్తికి గాయాలు

కరప: ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. కరప గ్రామానికి చెందిన మేడిశెట్టి వీరకుమార్ కాకినాడలో విధులు ముగించుకుని సోమవారం రాత్రి సమయంలో ఇంటికి తిరిగి వెళుతున్నాడు. నడకుదురులోని ఒక డాబా రెస్టారెంట్ వద్దకు వచ్చేసరికి రామచంద్రపురం వైపు నుంచి కాకినాడ వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వీరకుమార్‌కు తలకు, ఇతర శరీర భాగాలకు గాయాలయ్యాయి. స్థానికులు అతడిని 108లో కాకినాడ ఆసుపత్రికి తరలించారు. వీరకుమార్ ఒక చానల్‌లో పాత్రికేయుడిగా పనిచేస్తున్నాడు.

కరప మండల అధికారుల ఫోన్‌నంబర్లు

ఎంపీడీఓ	9346790319
తహసీల్దార్	9849903908
ఈఓ పీఆర్ ఆర్డీ	9849352293
మండల ఇంజనీరింగ్ అధికారి	8886865417
మండల వ్యవసాయాధికారి	8331056589
ఎంఈఓ-1	8008293994
ఎంఈఓ-2	8919940656
హౌసింగ్ ఏఈఈ	7093930450
ఉపాధిపథకం ఏపీఓ	7093998259
వెలుగు ఏపీఓం	9959989273
ఎలక్ట్రికల్ ఏఈ	9440812638
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9603007219
ఇరిగేషన్ ఏఈఈ	9704651826
డ్రైయినేజ్‌శాఖ ఏఈఈ	9963744219
ఆర్అండ్‌బి ఏఈఈ	9440818530
కరప పీహెచ్‌సీ డాక్టర్	8096940176
వేళంగి పీహెచ్‌సీ డాక్టర్	9962553545
పశుసంవర్ధకశాఖ ఏడీపీ	9490047668
నడకుదురు వెటర్నరీడాక్టర్	9652547579

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజనల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్	9290145126
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227

ఏ మరుగున ఏముందో!

- జీజీహెచ్ టీవోటీలో పొంచి ఉన్న ప్రమాదం
- ప్రమాదకరంగా పీజీ రూంలోని వాష్ రూం
- ఎప్పుడైనా కుప్పకూలేలా సీలింగ్ శ్లాబ్
- చిన్న గోడతో పురుషుల, మహిళల వాష్ రూం

కాకినాడ క్రైం: జీజీహెచ్‌లో రోగుల ప్రాణాలు రక్షిస్తున్న వైద్యులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పనిచేయాల్సిన దయనీయ స్థితి కొనసాగుతోంది. రోగుల సేవలో నిరంతరాయంగా శ్రమించే వారికి విధి నిర్వహణలో కనీస భద్రత కరవవుతోంది. సర్జికల్ బ్లాక్‌లో ఉన్న టీవోటీ(ట్విన్ ఆపరేషన్ థియేటర్) ఫిమేల్ పీజీ రూంలో ఉన్న వాష్ రూంలో సిమెంట్ సీలింగ్ ఏ సమయంలోనైనా ఉన్న పళంగా కుప్పకూలే ప్రమాదం ఉంది.

కొద్ది రోజుల క్రితం అదే సీలింగ్ నుంచి భారీ సిమెంట్ పెచ్చు ఊడి అక్కడి సిరామిక్ లేవెటరీ కమోడ్‌పై పడింది. ఈ ధాటికి అంతబలమైన కమోడ్ కూడా తునాతునకలైంది. ఆ భయానక దృశ్యాన్ని చూసిన పలువురు వైద్యులు వణికిపోయారు. అంతకు ముందు దానిని వినియోగించిన వైద్యురాలికి తృటిలో ప్రాణాపాయం తప్పిందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పోర్సిలిన్ సిరామిక్ కమోడ్ కంటే తలేమీ బలమైంది కాదని ఆసుపత్రికి చెందిన ఓ వైద్యాధికారి పేర్కొనడం విశేషం. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారానికి ఆసుపత్రి అధికారులు సహా ఏపీఎంఎస్ఐడీసీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ముక్కలైన కమోడ్ స్థానంలో కొత్త కమోడ్ వేసేసి చేతులు దులిపేసుకున్నారు. అసలు ప్రమాదానికి కారణం అయిన సిమెంట్ సీలింగ్‌ను కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. ఏ క్షణంలోనైనా తేమపట్టి, అవశేషంగా, ఉబ్బి ఉన్న ఆ సీలింగ్ నెత్తిన పడే ప్రమాదం ఉంది. మృత్యు ఘంటికలు మోగిస్తున్న సీలింగ్ ఉన్న ప్రమాదకర స్థితిని పూర్తిగా విస్మరించారు. కనీస మరమ్మతులు లేకుండా అలాగే వదిలేశారు. సీలింగ్‌ను అలా వదిలేసి కమోడ్ వేయడం అక్కడి పీజీ వైద్యులను ప్రమాదంలోకి నెట్టడమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

త్వరలో నిర్మాణ పనులు

ఈ అంశంపై జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారిని వివరణ కోరగా ఈ సమస్య పరిష్కారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎంఎస్ఐడీసీ) అధికారుల పరిధిలో ఉందన్నారు. కాగా ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ రత్నరాజును ఈ విషయమై సంప్రదించగా త్వరలో నిర్మాణ పనులు చెప్పడతామని పేర్కొన్నారు.

వాష్ రూం గోడా.. వాలీబాల్ నెట్టా..

ఆసుపత్రి అధికారులు మహిళా వైద్యుల ఆత్మాభిమానంతో ఆటలాడుకుంటున్నారు. వారి వాష్ రూం పక్కనే పురుషుల వాష్ రూం ఉంటుంది. అయితే ఇరు వాష్ రూంను కలిపే ఉమ్మడి గోడ నిర్మాణం ఓ విచిత్రం ఇక్కడ. అది వాష్ రూం గోడ అనుకున్నారో వాలీబాల్ నెట్ అనుకున్నారో. రెండు వాష్ రూంలను కలిపే కామన్ వాల్‌ను అసంపూర్తిగా నిర్మించారు. కురచగా మనిషి అంత ఎత్తులో కట్టి వదిలేశారు. ఆ గోడను సీలింగ్‌కు కలపలేదు. ఆ గోడ పక్కన నించుంటే అవతలి వాష్ రూం స్పష్టంగా కనిపించే దయనీయ స్థితి. అంటే ఓ వాష్ రూం లోపలి నుంచి మరో వాష్ రూం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ స్థితిలో మహిళలు, పురుషులు ఇరువురు అభద్రతా భావంలో మగ్గిపోతున్నారు. మహిళలు మరింత వేదన అనుభవిస్తున్నారు.



విరిగిపడిన సిమెంట్ పెళ్లల ధాటికి తునాతునకలైన సిరామిక్ కమోడ్ (ఫైల్)



కమోడ్ పైనే ప్రమాదకరంగా సీలింగ్, పక్కనే లేడీస్, జెంట్స్ వాష్ రూం మధ్య ఉన్న కురచ గోడ

19న బీసీ, ఓబీసీ ఉద్యోగుల వార్షిక సమావేశం

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ఈ నెల 19వ తేదీన తాడేపల్లి విజయవాడ క్లబ్‌లో రాష్ట్ర ప్రభుత్వ బీసీ, ఓబీసీ ఉద్యోగుల సంఘ వార్షిక సమావేశం నిర్వహిస్తున్నట్లు బీసీ ఉద్యోగుల సంఘ ఆర్థిక కార్యదర్శి ములంపాక శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌పీఆర్ విఠల్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర బీసీ మంత్రులకు సత్కారం చేస్తామని, ఉమ్మడి తూర్పుగోదావరి నుంచి దాదాపుగా 300 మందికి పైగా ఉద్యోగులు పాల్గొంటున్నారన్నారు. కాకినాడ జిల్లా అధ్యక్షుడు రామానుజం, ప్రధాన కార్యదర్శి గంటి రాధాకృష్ణ ఆధ్వర్యంలో మూడు బస్సుల్లో 150 మంది వరకూ పాల్గొంటున్నారని తెలిపారు.

ఆదిత్య అకడమిక్ కౌన్సిల్ తొలి సమావేశం

బాలాజీచెరువు: ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల తొలి అకడమిక్ కౌన్సిల్ సమావేశం సోమవారం కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించారు. నన్నయ వర్సిటీ ప్రొఫెసర్లు స్వామి, కెజియారాణి, సుజనారాజ్‌ల బృందంలో పాటు సబ్జెక్టు నిపుణులు, పలు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. కళాశాలకు సంబంధించి పలు అంశాలపై సూచనలతో పాటు నాణ్యత ప్రమాణాలు, ప్లేస్‌మెంట్స్ విషయాలపై చర్చించారు. ఈ సమావేశంలో కళాశాల ఏడీ డాక్టర్ నాయడు, ప్రిన్సిపాల్ కె.కరుణ పాల్గొన్నారు.

ధనుర్మాసోత్సవాల ప్రారంభం

కాకినాడ రూరల్: ధనుర్మాస ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పలు ఆలయాలలో ధనుర్మాస పూజలతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. రమణయ్యపేట ఆర్టీసీ కాలనీలో తెల్లవారు జామున తీర్థ బిందె సంగ్రహణతో ఉత్సవాలను ఆలయ అర్చకుడు పవన్‌కుమార్ ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులతో ఉత్సవాలలో పాల్గొన్నారు. నెల రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు సంక్రాంతి పండగలో గోదా కల్యాణం ఘనంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు తెలిపారు.

తిరుప్పావై ప్రవచనం

కాకినాడ రూరల్: ధనుర్మాసం సందర్భంగా సర్పవరంలోని రాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. భక్తులు ఆలయంలోని గోదా అమ్మ వారి ఎదురుగా తిరుప్పావై ప్రవచనం చేశారు. ఆలయ ఈఓ మాచిరాజు లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు ధనుర్మాస పూజలు చేపడుతున్నారు.



తీర్థ బిందె సంగ్రహణంలో పాల్గొన్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో శ్రీ, భూ సమేత వేంకటేశ్వరస్వామి వారు



సర్పవరంలో శ్రీరాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామి



ఆలయంలో తిరుప్పావై ప్రవచనం చేస్తున్న భక్తులు

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

- అధికారులకు కమిషనర్ భావన ఆదేశం
- పీజీఆర్ఎస్‌లో వినతుల స్వీకరణ

కాకినాడ సిటీ: డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై సుమారు ఎనిమిది మంది వివరించిన సమస్యలు ఆమె విన్నారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలు స్వయంగా విని, పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా పలు సమస్యలపై అర్జీలు అందాయి. వాటిపై కమిషనర్ భావన సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, నగరపాలక సంస్థ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎస్ఈ కామేశ్వరరావు, మేనేజర్ సత్యనారాయణ, ఏడీహెచ్ సిరిల్, టీపీఆర్వో శైలజ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.



మహిళ సమస్యను తెలుసుకుంటున్న కమిషనర్ భావన

పొట్టి శ్రీరాములును ఆదర్శంగా తీసుకోవాలి



హరిరామ ప్రసాద్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): పొట్టి శ్రీరాములును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపాణ్యం పేర్కొన్నారు. పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవంపై ఒకరోజు జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపాణ్యం మాట్లాడుతూ శ్రీరాములును నేటికీ మనం స్మరించుకుంటున్నామంటే ఆయన చేసిన త్యాగం ఎంత గొప్పదో అందరికీ అర్థమౌతుందని, ఆయన ఆదర్శంతో దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఏయూ ప్రొఫెసర్ ప్రేమానందం, మౌలానా ఆజాద్ ఉర్దూ ప్రొఫెసర్ రత్నాకర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు తన ప్రాణాన్ని తృణప్రాయంగా అర్పించారన్నారు. మహాత్మ గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషిచేసిన మహనీయుడన్నారు. రాష్ట్రం కోసం, దేశం కోసం ముఖ్యంగా తెలుగు జాతికోసం ఆలోచించిన వ్యక్తి అని వారు వివరించారు. సంగీత దర్శకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా యువతలో చైతన్యం నింపవచ్చన్నారు. నాగార్జున వర్సిటీ ప్రొఫెసర్ వరప్రసాదమూర్తి అభ్యుదయ సాహిత్యంపై ప్రసంగించారు. అనంతరం కళాశాల తెలుగు హిందీ విభాగాధిపతి డాక్టర్ హరిరామప్రసాద్ రచించిన హిందీ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెలవుపై వెళ్లి తిరిగిరాని లోకానికి..

- ఏలూరులో ఏపీఎస్పీ కానిస్టేబుల్ మృతితో బెటాలియన్‌లో విషాదఛాయలు



ఏపీఎస్పీ కానిస్టేబుల్ మధుబాబు (ఫైల్)

కాకినాడ రూరల్: తల్లి ఆరోగ్యం బాగోలేదని సొంతూరు ఏలూరు వెళ్లిన ఏపీఎస్పీ కానిస్టేబుల్ రామేశ్వరపు మధుబాబు (41) తిరిగి రాని లోకానికి వెళ్లిపోయాడు. నాలుగు రోజుల లీవు ముగించుకుని విధులకు బయలుదేరిన ఆయనకు విధి వక్రించింది. ఏలూరులో ఆదివారం శ్రీచైనత్య కళాశాల వద్ద కాలిబాట మార్గంలోని ఉన్న రైలు పట్టాలు దాటుతుండగా కాకినాడ నుంచి తిరుపతి వెళ్లే రైలు ఢీకొనడంతో ఆయన మృతి చెందాడు. దీంతో బెటాలియన్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. తమలో ఒకరిగా దాదాపు పనిచేస్తూ, కలిసి మెలిసి తిరిగే మధుబాబు మృతిని బెటాలియన్ సిబ్బంది జీర్ణించుకోలేకపోతున్నారు. మధుబాబుకు 2004లో ఏపీఎస్పీలో ఉద్యోగం వచ్చింది. శిక్షణ అనంతరం 2005 ఆగస్టు 17న విధుల్లో చేరారు. తండ్రి కనకరాజు లేరు. తల్లి సరోజని వృద్ధాప్యంలో ఉన్నారు. ఆయనకు భార్య ఆదిలక్ష్మి, 12 ఏళ్ల కుమార్తె వందన, కుమారుడు సాత్విక్ రామ్ ఉన్నారు. ఈనెల 13న తల్లి ఆరోగ్యం బాగాలేదని చూసి రావడానికి నాలుగు రోజుల సెలవుపై వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబానికి అండగా ఉంటామని కమాండెంట్ ఎం.భావన తెలియజేశారు.

విప్లవ చైతన్య మూర్తి బోయి భీమన్న



బోయిన భీమన్న వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రసాద్‌నాయుడు

కంబాలచెరువు: సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి బోయి భీమన్న విశేష కృషి చేశారని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ఐ.ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో బోయి భీమన్న వర్ధంతిని ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమన్న రాసిన పాలేరు, కూలి రాజు, గుడిసెలు తగలబడుతున్నాయి వంటి నాటకాలు మన రాష్ట్రంలో సంచలనం కలిగించాయన్నారు. భాష, కవిత్వం పట్ల భీమన్నకు స్పష్టమైన ఆధునిక అభిప్రాయాలు ఉండేవని చెప్పారు. సృనాత్మక రచయితే కాకుండా, ఆయన గొప్ప విమర్శకుడన్నారు. ఆయన ఎంత గొప్ప మానవతావాదో అంత గొప్ప హేతువాది అని ప్రసాద్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు .

వ్యాపార రంగంలో రాణించాలి



కాపు వ్యాపారవేత్తలకు ఆహ్వానం బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఆప్తా ప్రతినిధులు

- కాపు యువతకు ఆప్తా ప్రతినిధి వరప్రసాద్ పిలుపు

బాలాజీచెరువు: కాపు యువత వ్యాపార రంగంలో రాణించాలని అమెరికా ప్రోగ్రాసివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్తా) హైదరాబాద్ ప్రతినిధి వరప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ప్రైవేట్ హోటల్లో సోమవారం రాత్రి ఆప్తా ఆధ్వర్యంలో కాపు వ్యాపారస్తుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు వ్యాపారు అందరూ ఐక్యంగా ఉండి వ్యాపార రంగంలో రాణించాలని, అవసరమైతే అప్తా ద్వారా ఎన్‌ఆర్ఐల సహకారం ఉంటుందన్నారు. త్వరలో హైదరాబాద్‌లో దీనిపై సదస్సు నిర్వహించి పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. ముందుగా ప్రాంతాల వారీగా సమావేశాలు నిర్వహించి అందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సంగిశెట్టి అశోక్ అధ్యక్షత వహించగా చాంబర్ ఆఫ్ కామర్స్ పూర్వ అధ్యక్షుడు దేగల చంద్రశేఖర్, వివిధ వాణిజ్య, వాపార రంగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ మండల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు

ఎంపీడీఓ	పసుపులేటి సతీష్	98481 83847		
ఎంపీపీ	బందిలి విరీష	88977 14834		
గ్రామం	**ప్రత్యేక అధికారి/సర్పంచ్**		**కార్యదర్శి**	
రమణయ్యపేట	కేఎస్ వరప్రసాద్	91544 09525	జె.నరసింహరావు	98483 33678
వాకలపూడి	కేఎస్ వరప్రసాద్	91544 09525	పి.పాండురంగారావు	98857 63592
వలసపాకల	జి.శ్రీనివాసరావు		ఆర్ఎస్ఎన్ మూర్తి	94404 11936
ఇంద్రపాలెం	ఎంఎస్ఆర్ ఆంజనేయులు	94921 60499	ఎం.శివప్రసాద్	98497 48720
చీడిగ	పసుపులేటి సతీష్	98481 83847	బి.గోవిందరాజులు	99599 94646
తూరంగి	జి.శ్రీనివాసరావు	77022 99660	జీవీ రమణమ్మ	99516 72981
గంగనాపల్లి	గీసాల మహాలక్ష్మి	91606 99909	కర్రి శ్రీనివాసరావు	99495 63418
కొవ్వాడ	కోటిపల్లి ఉమ	99660 97456	జి.చిరంజీవి	99127 77608
కొవ్వూరు	పిల్లి చక్రరావు	98483 98161	ముత్యాల వరలక్ష్మి	98496 52455
నేమాం	రామదేవు సూర్యప్రకాశరావు	97053 89099	ఎల్‌వీఎల్ దేవి	99086 74433
పండూరు	వలవల అమ్మాజీ	98487 54599	ఎం.రామమోహన్‌చౌదరి	93918 30892
పి.వెంకటాపురం	పెంకే లక్ష్మి	99089 09820	ఎండీ స్వస్థల షరీఫ్	89770 61120
పెనుమర్తి	పెంకే ఆనందకుమార్	78935 76090	చిక్కాల వెంకటరమణ	79931 12114
రేపూరు	నక్కా వీరన్న	99482 91614	కె.విజయ ఝాన్సీ	83175 22877
సర్పవరం	శీలం నాగేశ్వరరావు	98487 43953	పి.శ్రీనివాస్	98666 89968
సూర్యారావుపేట	సూరాడ చిన్నీ	99126 71919	ఎల్‌వీఎల్ దేవి	63035 74042
తమ్మవరం	గొల్లపల్లి రామస్వామి	98499 98334	బి.రాజేంద్రకుమార్	80088 15021
తిమ్మాపురం	బీవీవీ సత్యనారాయణ	98484 43334	ఎస్.నాగఫణిబాబు	99086 74433

కలెక్షన్ ఏజెంట్‌పై దాడి

కాకినాడ క్రైం: కాకినాడలో ఓ వ్యక్తిపై మరో వ్యక్తి చాకుతో దాడికి పాల్పడ్డాడు. మెయిన్ రోడ్‌లో బజాజ్ ఫైనాన్స్ సంస్థలో పనిచేస్తున్న రాజవొమ్మంగికి చెందిన వెలుసూరి కనకరాజు కుమార్‌పై జగన్నాథపురానికి చెందిన లంకే శ్రీనివాస్ కత్తితో దాడికి పాల్పడ్డాడు. బజాజ్ ఫైనాన్స్ కార్యాలయంలో జరిగిన ఈ దాడిలో కనకరాజు గాయాలపాలయ్యాడు. సహోద్యోగులు అతడిని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఇరువురి మధ్య వ్యక్తిగత విభేధాలు ఉన్నాయని చెబుతుండగా, కలెక్షన్ ఏజెంట్ కనకరాజు శ్రీనివాస్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఈఎంఐ కోసం వేధించాడని అక్కడి వారు చెబుతున్నారు. ఆ వేదన భరించలేక శ్రీనివాస్ బజాజ్ కార్యాలయానికి వచ్చి కార్యాలయంలో ఉన్న కనకరాజుతో ఎందుకు ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను వేధిస్తున్నావంటూ ఆపై దాడికి పాల్పడ్డాడని చెబుతున్నారు. దాడికి పాల్పడిన శ్రీనివాస్‌పై కేసు నమోదు చేశామని టూ టౌన్ పోలీసులు తెలిపారు.